రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్

మహానాడు ప్రాంగణంలో అశేష జనవాహిని - జాతీయ అధ్యక్షుడిగా ప్రమాణం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అదే.. మహాజోరు!

కడప నగర శివారులోని పబ్బాపురం సమీపంలో నిర్వహించిన మహానాడు జోరు అప్రతిహతంగా కొనసాగింది. నగరంలోని జాతీయ, జిల్లా రహదారులు మొదలుకుని బ్రిడ్జిలు, కూడళ్ల వరకు ఎక్కడ చూసినా పసుపు జెండాల రెపరెపలాడాయి. మహానాడు మూడ్రోజుల కార్యక్రమంలో భాగంగా రెండవరోజు బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప కులు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రాజకీయ నాయకులు ఎన్‌టిఆర్ స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కళాకారుల పాటలు, బాలబాలికల నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువకుల కేరింతలు, మహిళలు పసుపు దుస్తులు ధరించి ఉల్లాసంగా కదిలివచ్చారు. అనంతరం మహానాడులో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీకి సంబంధించిన ఆరు సూత్రాల ప్రకటన, ఆమోదం, తర్వాత పార్టీ అధ్యక్షుని నోటిఫికేషన్ విడుదల, ఎన్నిక, ప్రమాణం, ప్రసంగంతో ముగియనుంది. ఎన్‌టిఆర్ జయంతి అనంతరం జాతీయ అధ్యక్షుని ఎన్నిక, నూతన అధ్యక్షుని ప్రసంగాలతో ఉత్సాహపూరితంగా టిడిపి 44వ మహానాడు రెండవ రోజు కార్యక్రమం సాగింది. గురువారం మహానాడు ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని అట్టహాసంగా జరగనుంది.

ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి
ఆకట్టుకున్న నాయకుల ప్రసంగాలు
నేడు భారీ బహిరంగసభ

మహానాడులో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మహిళలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/కడప/కడప అర్బన్

కడప నగర శివారులోని పబ్బాపురం సమీపంలో టిడిపి 44వ మహానాడు మూడ్రోజుల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించింది. జయంతి వేడుకలతో మొదలుకుని పార్టీ సంస్థాగత నిర్మాణం, గురువారం మధ్యాహ్నం అనంతరం ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించింది. టిడిపి జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్, ఎపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బక్కెన నరసింహులతోపాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఆరు సూత్రాల ప్రశ్నావళిని ప్రతిపాదించి ఆమోదం లభించింది. రాష్ట్రంలోని 26 జిల్లాల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి రావడంతో పసుపు దండును తలపించింది.

పసుపుతోరణాలతో సర్వాంగసుందరం

కడప పసుపుతోరణాలతో నూతనశోభను సంతరించుకుంది. నగరంలోని జాతీయ, రాష్ట్ర, పట్టణ రహదారులు, బ్రిడ్జిల, ఫ్లైఓవర్ బ్రిడ్జిల పొడవునా పసుపుజెండాల రెపరెపలతో కళకళలాడుతోంది. ఆర్టీసీ, పాతబస్టాండ్ల నుంచి కోటిరెడ్డి సర్కిల్, సెవెన్‌రోడ్స్, జిల్లా పరి షత్ కూడళ్లు, బాలాజీనగర్ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి, రాయచోటికి వెళ్లే ఔటర్‌రింగు రోడ్డు మీదుగా మహానాడు ప్రాగణం వరకు పసుపు జెండాల రెపరెపలు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, పసుపు తోరణాల మధ్య మహానాడు సంబరం అంబరాన్ని అంటింది. పాటల ప్రదర్శ నలు, మహిళల నృత్య ప్రదర్శనలతో ఆబాలగోపాలాన్ని అలరించాయి.

ఆకట్టుకున్న ప్రసంగాలు

టిడిపి రాష్ట్ర మహానాడు రెండవరోజు కార్యక్రమానికి ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ అధ్యక్షత వహించారు. అనంతరం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్ర బాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరసింహులు, నర్సిరెడ్డి కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ సహా పలువురు నాయకులు, మహిళలు ఉత్సాహపూరితంగా పాల్గొని ప్రసంగించారు. టిడిపి నూతన అధ్యక్షుని ఎన్నికైన అనంతరం నూతన అధ్యక్ష హోదాలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగించ డంతో ముగిసింది.

చిరుజల్లుల దరహాసం

మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టిఆర్ జయంతి వేడుకలకు చిరుజల్లులు సాగతం పలికాయి. మూడ్రోజులుగా సాయంత్రం పూట సన్నని జల్లులతో కూడిన వర్షాలు కురుస్తున్న నేపథ్యం తెలిసిందే. మహానాడు తొలిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు చల్లని వాతావరణంతో ఆహ్లాదాన్ని కలిగించింది. రెండవ రోజు మధ్యాహ్నం తరం రెండు దఫాలుగా చిరుజల్లులు కురవడం ఆందోళన కలిగించింది. చిరుజల్లులకే పరిమితం కావడంతో ఎటువంటి ఆటం కమూ లేకుండా సాగిపోయింది.

10 రోజుల్లో 'ఉక్కు' పనులు
గండికోటను అద్భుతంగా అభివృద్ధి చేస్తాం
- టిడిపి రాష్ట్ర మహానాడులో చంద్రబాబునాయుడు వెల్లడి

రాబోయే 10 రోజుల్లో కడప ఉక్కు పరిశ్రమ పనులను ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర మహానాడు రెండవరోజు సాయంత్రం టిడిపి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ప్రసంగించారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటును రెండు దశల్లో రూ.తొమ్మిది వేల కోట్లతో పనులు చేపడతామన్నారు. ఫేజ్-1 దశలో రూ.4,500 కోట్లు, ఫేజ్-2 దశలో రూ.4,500 కోట్లతో పనులు పూర్తి చేసి, తానే ప్రారంభిస్తానని తెలిపారు. ఫలితంగా మూడు వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. గండికోట పర్యాటక కేంద్రాన్ని అద్భుతంగా అభివృద్ధి పరుస్తామన్నారు. శ్రీకృష్ణదేవ రాయుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు ప్రారంభించామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఏప్రాజెక్టుకు ఇంతటి కేటాయింపులు, ప్రాధాన్యత ఇవ్వలేదని పేర్కొన్నారు. రూ.3,600 కోట్లతో బద్వేల్-నెల్లూరు కృష్ణపట్నం వరకు నాలుగు వరుసల జాతీయ రహదారిని నిర్మిస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులను అభివృద్ధి పరుస్తామని తెలిపారు.

తండ్రి చంద్రబాబు ఆశీర్వాదం పొందుతున్న నారాలోకేష్

చంద్రబాబును సన్మానిస్తున్న మంత్రులు, నాయకులు

రూ.16,619 కోట్లతో రుణ ప్రణాళిక

- బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

2025-26 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను పక్కగా అమలు చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి బ్యాంకర్లకు సూచించారు. బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్నమయ్య జిల్లాలోని వివిధ బ్యాంకులతో 2024-25వ ఆర్థిక సంవత్సరానికి గాను రుణ మంజూరు ప్రణాళిక అమలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌డిఎం ఆంజనేయులు 2024-25వ ఆర్థిక సంవత్సరానికి 131 శాతం రుణాలు మంజూరు చేశామని ఇచ్చిన లక్ష్యాలను మించి మంజూరు చేశామని కలెక్టర్‌కు వివరించారు. ప్రాధాన్యత రంగాలైన వ్యవసాయానికి నిర్దేశించిన లక్ష్యానికి మించి 126 శాతం రుణాలు మంజూరు చేశామని పేర్కొన్నారు. పరిశ్రమలు, సేవా రంగాలకు నిర్దేశించిన లక్ష్యానికి మించి 108 శాతం పైగా రుణాలు మంజూరు చేశామని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయము పరిశ్రమల రంగాలకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని ఎస్‌హెచ్‌జి గ్రూపుల లోన్లకు సంబంధించి డిఆర్‌డిఎ పీడీ సూచించినట్లుగా డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత రుణ మంజూరు ప్రారంభించాలని సూచించారు. అనంతరం జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2025-26 పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.16,619 కోట్లలో వ్యవసాయానికి రూ.12,273 కోట్లు, పరిశ్రమలు, సేవారంగానికి రూ.1495 కోట్ల రుణాలు మంజూరు చేయాలని నిర్దేశించారు. సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఒ నవీన్ కుమార్, నాబార్డ్ డిడిఎం విజయ విహారి, ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ కోటిరెడ్డి, ఎల్‌డిఎం ఆంజనేయులు వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా పనిచేయండి

- వైసిపి నాయకులకు జగన్ సూచన

జగన్‌ను కలిసిన మదనపల్లె వైసిపి నాయకులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కలిసికట్టుగా పనిచేసి మదనపల్లె నియోజకవర్గంలో వైసిపిని పటిష్టం చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్, నాయకులకు సూచించారు.తాడేపల్లి వైసిపి కేంద్ర కార్యాల యంలో మదనపల్లెకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులతో జగన్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో మదనపల్లె మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి నిస్సార్ అహమ్మద్ హాజరైనారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, ఎపిఎండిసి మాజీ చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా, జడ్‌పిటిసి ఉదయ్ కుమార్, వైస్ చైర్మన్ నూర్ అజాం, కౌన్సిలర్లు మదనపల్లె మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజర య్యారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతం, రాబోయే మున్సిపాలిటీ ఎన్ని కలపై ఫోకస్ చేయాలని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో పార్టీ స్థితిగతులపై ఆరా తీశారు. అనంతరం మదనపల్లె నియోజకవర్గం నుండి హాజరైన సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, ఎపిఎండిసి మాజీ చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజా, కౌన్సిలర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడానికి చేస్తున్న చర్యలను ప్రస్తావించిన జగన్మోహన్‌రెడ్డి ఇలానే కొనసాగించాలని సూచించారు. పలు సూచనలు, సలహాలు అందించారు. మదనపల్లె మున్సిపల్ చైర్‌పర్సన్ మనుజా, హాజరైన కౌన్సిలర్లును పేరు పేరున జగన్మోహన్‌రెడ్డికి పరిచయం చేసి ప్రతి ఒక్కరితో విడివిడిగా ఫోటో తీసుకున్నారు. రాబోయే ప్రభుత్వం మనదేనని ప్రతిఒక్కరూ కలసికట్టుగా పనిచేయాలని కోరారు. అనంతరం నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డితో సమావేశం అద్భుతంగా జరిగిందని, ఈ సమావేశం పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని ఇస్తుందని స్పష్టం చేశారు.

3 నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి-పీలేరు

మాట్లాడుతున్న ఎస్ఎస్ఎ బృందం సభ్యులు

సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు జూన్ 3 నుంచి 6 రోజుల పాటు నిర్వహించనున్న ఫౌండేషన్ ఆఫ్ లిటరసీ అండ్ న్యూమరసి శిక్షణా కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తయ్యాయని సర్వ శిక్ష అభియాన్ ప్రతినిధులు తెలిపారు. పీలేరులో ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఎంపిక చేసిన శ్రీభువన విద్యాలయాన్ని బుధవారం ఎస్-ఎస్ఎ బృందం పరిశీలిం చింది. శిక్షణ కేంద్రంగా ఎంపికైన విద్యాలయంలో ఉపాధ్యాయుల శిక్షణ కోసం తగన సౌకర్యాలు, తరగతి గదుల ఏర్పాట్లు, పాఠ్యవిషయాలను అభ్య సించేందుకు సరైన వాతావరణం కల్పించబడిందా లేదా అనే కోణంలో బృందం సమగ్ర పరిశీలన చేసింది. శిక్షణ పొందే ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయన్న విషయాన్ని వారు స్పష్టం చేశారు. జిల్లాలోని నాలుగు ప్రధాన డివిజన్లైన పీలేరు, మదనపల్లి, రాయచోటి, రాజంపేట కేంద్రాల్లో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ప్రతినిధులు చాణిక్య రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీభువన విద్యాలయం ప్రిన్సిపల్ గుణలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డైరెక్టర్ లలితమ్మ

నెలసరి పరిశుభ్రతపై బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెలసరి పరిశుభ్రతా దినోత్సవ కార్యక్రమాన్ని ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ నర్సింగ్ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మాట్లాడుతూ సమాజంలో నెలసరిపై ఉన్న అపోహలు, మూఢ నమ్మకాలు తొలగాలంటే నెలసరి పరిశుభ్రతపై నిశ్శబ్దాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. ఇది సమాజంలో ప్రతి స్త్రీలో జరిగే సాధారణ పక్రియని, దీన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. పీరియడ్స్ సమయంలో స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రాధిక మాట్లాడుతూ ప్రతి స్త్రీలో వచ్చే నెలసరి విషయంలో భయపడవద్దని,సిగ్గుపడవద్దని సూచించారు. ఎవరికైనా సందేహాలుంటే గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ విషయానికి సంబంధించి స్టూడెంట్స్ అడిగిన సందేహాలకు సలహాలు, సూచనలు అందించి నివృత్తి చేశారు. ప్రముఖ న్యాయవాది రమాదేవి మాట్లాడుతూ భారతదేశంలో నివసించే ప్రతి పౌరునికి ఎదురయ్యే ఎటువంటి సమస్యకైనా పరిష్కారం కల్పించడానికి భారత రాజ్యాంగం హక్కు కల్పించిందని ఈ అవకాశం అందరు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ టోనీ, గాయత్రీ, పోర్డ్ సిబ్బంది నరసింహ, జయలక్ష్మి, స్వర్ణ, జలజ, సుభాషిణి, ట్యూటర్స్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జీవకోటి మనుగడకు మొక్కలే ఆధారమని శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చెర్లోపల్లిలో మడగలం పుష్పమ్మ సంస్మరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణించిన వారి కుటుంబాలలో వారి జ్ఞాపకార్థం ఒక మొక్కను నాటి సంరక్షించడం వలన వారు మరణించినప్పటికీ మొక్క రూపంలో జీవించి ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ జనన, మరణాలకు సాదృశ్యంగా చెట్లను విరివిగా పెంచాలని, తద్వారా పర్యావరణాన్ని సంరక్షించుకోవాలని కోరారు. మరణించిన వారి అవయవాలను ఉదారంగా దానం చేసి మరొకరి జీవనానికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో శాంతి కుమార్, బాబు, ఏసన్న, జయరాజు, చంద్ర పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ చేస్తున్న మడగలం ప్రసాద్

'మదనపల్లెను జిల్లాగా ప్రకటించాలి'

మాట్లాడుతున్న పిటిఎం శివప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కడపలో జరుగుతున్న మహానాడులో మదనపల్లె జిల్లాను ప్రకటించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఇక్కడి ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని మదనపల్లె జిల్లా సాధన సమితి కన్వీనర్ పిటిఎం శివప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం మదనపల్లెలో నిర్వహించిన మినీ మహానాడులో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ రొంపిచర్ల, మదనపల్లె సభల్లో మొదటి ఆరు నెలల్లోనే మదనపల్లె, పుంగనూరు, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలను కలిపి మదనపల్లె జిల్లా ఏర్పాటు చేస్తామని, మదనపల్లె జిల్లా కేంద్రంగా ఉంటుందని ప్రకటించారని గుర్తుచేశారు. అధికారం చేపట్టి ఏడాది దాటిపోయినా ఇప్పటికీ మదనపల్లె జిల్లా ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి జాతీయ గీతాన్ని అందించిన మదనపల్లెకు ఎంతో చారిత్రక ప్రాశస్థత ఉందని, జిల్లాకు ఉండవలసిన అన్ని అర్హతలూ మదనపల్లెకు ఉన్నాయని చెప్పారు. బ్రిటిష్ ఏలుబడిలో 1807లో అప్పటి కడప కలెక్టర్ మదనపల్లెను విజిట్ చేసి, ఇక్కడి వాతావరణానికి ముగ్ధుడై, మదనపల్లెలో తన క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసి, ఇక్కడి నుండే పరిపాలన సాగించారని, ఆతర్వాత 1846లో మదనపల్లెలో సబ్ కలెక్టరేట్ ఏర్పాటు చేశారని తెలిపారు. మద్రాస్‌లో హైకోర్టు ఏర్పడ్డ తర్వాత 1875లో మదనపల్లెలో మున్సిబ్ కోర్టు ఏర్పాటు చేశారని, ఈ నేపథ్యంలో 1911లో కడప జిల్లా విభజన సమయంలో అప్పటికే సబ్ కలెక్టరేట్‌గా ఉన్న మదనపల్లెను జిల్లా కేంద్రంగా అప్ గ్రేడ్ చేయాల్సి ఉండగా, అప్పట్లో ఇక్కడ బలమైన రాజకీయ నేతలు ఎవరూ లేకపోవడంతో, జిల్లా కేంద్రం చిత్తూరుకు తరలించుకు పోయారని, ఆ తర్వాత పార్లమెంట్ సెగ్మెంట్ల ఏర్పాటు సమయం లోను మదనపల్లెకు అన్యాయం చేసి, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్‌లోకి కలిపేశారని చెప్పారు. మదనపల్లె జిల్లా కోసం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో 633 రోజులు నిరవధిక ఆందోళన చేసినా, కలెక్టర్‌కు 2,826 వినతులు సమర్పించినా గత ప్రభుత్వం స్పందించక పోగా, తమపై విచ్చలవిడిగా కేసులు నమోదు చేసి, వేధింపులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల మోహన్, టి.ఎ.పీర్‌బాషా, దివాకర్‌రావు, రెడ్డిప్రసాద్, గంగాధర్, రవిశంకర్, బి.నరసింహులు, కిరణ్ పాల్గొన్నారు.

హెచ్‌ఐవి అంటువ్యాధి కాదు

ప్రజాశక్తి-పీలేరు

హెచ్‌ఐవి అంటువ్యాధి కాదని, అది అంటించుకునే వ్యాధి అని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, పీలేరు కోర్ స్వఛ్ఛరేద సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన లేమితో కొందరు ఈ వ్యాధి బారిన పడుతున్నారని అన్నారు. ప్రజలకు వ్యాధి నివారణ, నియంత్రణ పట్ల తగిన అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా కెసి నటరాజ్ కళాబృందం ఆధునిక వీధి నాటికల ద్వారా హెచ్‌ఐవి, ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఆ వ్యాధి సోకకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, బాధితుల పట్ల వివక్ష చూపకుండా ఎలా కలసి జీవించాలని అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమములో ఐసిటిసి కౌన్సిలర్లు రవి, మోహన్ మురళి, కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ మేనేజర్ సుమలత ఔట్ రీచ్ వర్కర్లు హసీనా, రాజమ్మ, శైలజ, కళాకారులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

పీలేరు : థియేటర్‌లో తనిఖీ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

సినిమా థియేటర్లలో ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్ర వ్యాప్తంగా థియేటర్లలో తనిఖీలు జరుగుతున్నాయి. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రెవెన్యూ, పోలీసు అధికారుల జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. పట్టణంలోని థియేటర్లలో సోదాలు నిర్వహించారు. తహశీల్దార్ మహమ్మద్ అజారుద్దీన్ పట్టణంలోని ద్వారకా థియేటర్, వెంకటేశ్వర థియేటర్లలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు థియేటర్లు నిర్వహణ ఉండాలన్నారు. మరుగుదొడ్లు, హాల్ పరిశుభ్రత, ఫ్యాన్లు సక్రమంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వీరాంజనేయులు, వీఆర్ఓలు నాగేంద్ర, జయ రాంరెడ్డి పాల్గొన్నారు. **పీలేరు:** పట్టణంలోని సినిమా థియేటర్లను తనిఖీ చేసినట్లు తహశీల్దార్ భీమేశ్వరరావు తెలిపారు. స్థానిక జీవి సినిమాస్, సినిమాస్, ఎస్ఎస్.మహల్ థియేటర్ల ఆకస్మిక తనిఖీ చేసినట్లు చెప్పారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు థియేటర్ల రికార్డులు, థియేటర్లలోని వసతులు, థియేటర్ల లైసెన్సు, క్యాంటీన్లలోని తినుబండారాల ధరలు, తదితరాలను పరిశీలించారు. కార్యక్రమంలో వీఆర్ఓ సిద్దయ్య, రెడ్డిశేఖర్, నాగేంద్ర పాల్గొన్నారు.

పుల్లంపేట: టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న విశ్వనాథనాయుడు

ఘనంగా 'కస్తూరి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అనంతంపల్లి గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు పుట్టినరోజు వేడుకలను టిడిపి పంచాయతీరాజ్ జనరల్ సెక్రటరీ మదనపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానికంగా టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగిన పార్టీ కార్యాలయానికి వచ్చి వారి సమస్యలను తెలిపి పరిష్కరించు కోవచ్చునని అన్నారు. ప్రజా సమస్యల కోసం పార్టీ కార్యాలయం నిరంతరం తెరిచే ఉండటం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రొంపిచర్ల మురళి, రమణ, ఫణిష్ కుమార్, ఓబులవారిపల్లి మాజీ జడ్పిటిసి రమణ, అజయ్‌బాబు, అనంతం పల్లె సర్పంచ్ మురళి రెడ్డి, పల్లపు జనార్దన, గంప హరినాథ్, టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథనాయుడు జన్మదిన వేడుక లను ఆయన అనుచరులు పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పారిశ్రా మికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు కస్తూరిని గజమాలతో సన్మానించారు. కార్యకర్తల నడుమ కస్తూరి కేక్ కట్‌చేసి అభిమానులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాయు డోరి రమణ, ముక్కర శంకరయ్యనాయుడు, కస్తూరి కోటేశ్వరచౌదరి, రాజగోపాల్, రాఘవులు, ఇందిర, చిన్న పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి సన్మానం

ప్రజాశక్తి-కలికిరి

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరిని కలికిరి టిడిపి నాయకులు ఘనంగా సన్మానించారు. కడప నిర్వహించే మహానాడు సందర్భంగా కడపకు విచ్చేసిన ఆమె ముస్లిం మైనార్టీ మండల నాయకులు వైజాగ్‌బాషా ఆహ్వానం మేరకు ఆమె ఇందిరమ్మ కాలనీలోని ఆయన ఇంటికి విచ్చేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు నిజాముద్దీన్ మాజీ జడ్పిటిసి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి, వైస్ చైర్మన్ సనావుల్లా, నాయకులు దినకర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

వీరనాగిరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వీరనాగిరెడ్డి

ప్రజాశక్తి-వీరబల్లి : వైసిపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గాలివీటి వీరనాగిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో వారి స్వగృహంలో వైసిపి నాయకులు గజమాలలు, పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్తగా కష్టపడాలని పిలుపు నిచ్చారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటిసి శివరాంగౌడ్, రాజంపేట నియోజకవర్గ పబ్లిసిటీ ప్రెసిడెంట్ మాదిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి, సర్పంచులు రవికుమార్, శివరాం, మండల ప్రధాన కార్య దర్శి సీతారామరాజు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నరేష్ స్వామి, మండల సోషల్ మీడియా ప్రెసిడెంట్ శివరామ కృష్ణ గౌడ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడులో కార్మికుల సేవలు భేష్

ప్రజాశక్తి-కడప అర్బన్ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల సేవలు భేష్‌గా ఉన్నాయని పలువురు ప్రశంసిస్తూ ఉన్నారు. రాష్ట్ర, దేశ, విదేశాల నుంచి వేల సంఖ్యలో విచ్చేసిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు భోజనాలు, టిఫిన్, స్నాక్స్ అందు బాటులో ఉంచారు. భోజనానంతరం మిగిలిపోయిన ప్లేట్లు, నీళ్ల బాటలు, టీ కప్పులు, మిగిలిపోయిన ఆహార పదార్థాలను పారిశుధ్య కార్మికులు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు. తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. నీటి సమస్య ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్లతో నీటిని తీసుకు వస్తున్నారు. నిరంతరం చెత్తను తీసుకువెళ్లి వెళ్లే వాహనాలు ప్రాంగణంలోని చెత్త సేకరిస్తూ ఉన్నాయి. శుభ్రతపై నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి, అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం, ఎంహెచ్ఒ చంద్రశేఖర్ రావు పర్యవేక్షిస్తూ ఉన్నారు. ఎక్కడ చెత్త నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నారు. మహానాడు ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

పేరు మార్పు

అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం, ఊటుకూరు, కొండ్లోపల్లి, డోర్ నెంబర్ 6/72 కాపురస్తులు సిబ్యాల వెంకటేశు గారి కుమార్తె నైన సిబ్యాల రత్నమ్మ అను నేను ఈ దినం నుండి సిబ్యాల వెంకట రత్నమ్మగా పేరు మార్చుకొన్నాను.

ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

రాయచోటి : ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న డిఆర్ఓ మధుసూదన్‌రావు

ప్రజాశక్తి-రాయచోటి

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు ని, ఆయనకు భారతరత్న ఇవ్వడం తెలుగు వారందరినీ గౌరవించ డమేనని జిల్లా డిఆర్ఓ మధు సూదనరావు పేర్కొన్నారు. కీ.శే.నందమూరి తారకరామారావు 102వ జన్మ దినం సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు తెలుగువారిని గుర్తించేవారు లేరని మనల్ని మద్రాసీలని పిలిచే వారని ఆ దశ నుంచి తెలుగు వారందరికీ గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అనిని పేర్కొన్నారు. ఆయన తెలుగు భాషకు తెలుగువారికి ఎంతో ప్రాధాన్యతని ఇచ్చారని పోటీ పరీక్షలలో ఐదు శాతం మార్కులను తెలుగు మీడియం చదివే వారికి కలిపే వారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ సమాజ స్వరూపాన్ని రెండు రూపాయల కిలో బియ్యం, మహిళలకు సమాన హక్కులు, మద్యపాన నిషేధం వంటి పథకాలతో పూర్తిగా మార్చి వేశారన్నారు. అనంతరం అబ్బవరం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. సమావేశంలో రాయచోటి తహశీల్దార్ నరసింహకుమార్, ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ క్రాంతికుమార్, కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ రెడ్డప్ప రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

యుగపురుషుడు ఎన్‌టిఆర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎన్‌టిఆర్ యుగపురుషుడని ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ లో సభ్యునిగా పనిచేయడం తన అదృష్టమని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచవ్యాప్తంగా నిలిపేందుకు ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు ఎంతో మంది సామాన్య కార్యకర్తలను నాయకులుగా చేసిందని, ఆయన ఆశీస్సులతో, చంద్రబాబు సారధ్యంలో, లోకేష్ ప్రోత్సాహంతో తామందరం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. **రైల్వేకోడూరు :** ముక్కవారిపల్లి నుంచి మహానాడు రెండవ రోజు సభకి కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఉత్సాహంతో బయలుదేరారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మార్గమధ్యలో రాజంపేట బైపాస్ ప్రధాన రహదారిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి ముక్కా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **మదనపల్లె అర్బన్ :** సంక్షేమ పాలనకు సరైన నిర్వచనం చెప్పిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. ఎన్టీఆర్ కూడలిలో టిడిపి శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అత్యధిక స్థానాల్లో విజయం సాధించి దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, ఎస్ఎ.మస్తాన్, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, డ్యాన్స్ రెడ్డెప్ప, బెల్లెరెడ్డి ప్రసాద్, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, రమేష్‌రెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. **కలికిరి:** ఎన్‌టి.రామారావు పుట్టినరోజు వేడుకలను కలికిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. టిడిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు చిత్రపటా నికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, తహశీల్దార్ కార్యాల యంలో మహేశ్వరిబాయ్, ఎంపిడిఒ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఒ ఆధ్వర్యంలో సిబ్బంది ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **గాలివీడు :** మండల కేంద్రం లోని స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఎంపి డిఒ జవహర్‌బాబు ఎన్‌టిఆర్ చిత్ర పటానికి నివాళి అర్పిం చారు. కార్యక్రమంలో జావీర్‌అహ్మద్, జూనియర్‌అసిస్టెంట్ ఇంద్రసేనరెడ్డి, ఎపిఒలు రామ చంద్ర, హరిబాబు, ఇసి.రామన్న, టిఎఎస్ఎఫ్ఎలు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** ఎన్‌టిఆర్ కారణజన్ముడని మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఎన్‌టిఆర్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని జ్యోతి చౌక్ బస్టాండ్‌లో టిడిపి జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి ఎన్‌టిఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బి.కొత్తకోట పట్టణ కన్వీనర్ బంగారు వెంకటరమణ, టిడిపి మండల అధ్యక్షుడు నారాయణస్వామిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న రూపానందరెడ్డి

గుట్టుచప్పుడు కాకుండా బెల్ట్ షాపుల నిర్వహణ

- విచ్చలవిడిగా కర్ణాటక మద్యం విక్రయాలు
- పట్టని ఎక్సైజ్ శాఖ అధికారులు

పజాశక్తి-బి.కొత్తకోట

కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం పాలసీకి తూట్లు పొడుస్తూ మండలంలో కొందరు గుట్టుచప్పుడు కాకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులు యథేచ్ఛగా నిర్వహిస్తూ సోమ్ము చేసుకుంటున్నారని ప్రజలు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా తక్కువ రేటుకు మద్యం సరఫరా తోపాటు బెల్ట్ షాపులు నిషేధం, బయట రాష్ట్రాల నుంచి అక్రమమద్యానికి అడ్డుకట్ట వేయ డానికి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలను మండలంలో అమలు జరగకపోగా నియంత్రిం చాల్సిన ఎక్సైజ్ పోలీసులు పట్టి పట్టనట్లు వ్యహరి స్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విచ్చల విడిగా మద్యం దుకాణదారులు పోటీలు పడి గ్రామగ్రామాన బెల్ట్ షాపులకు శ్రీకారం చుట్టేశారు. కర్ణాటక అక్రమ మద్యం విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్నారు. తక్కువ ధర మద్యం అత్యధికంగా అమ్ముడు పోవడంతో మద్యం అమ్మకం దారులు స్వచ్ఛందంగా గ్రామాలకు వెళ్లి తమ అనుచరులను ఏర్పాటు చేసుకొని, బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే అధిక రేట్లకు అమ్ముకుం టున్నానే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లోని మద్యం ప్రియులకు ప్రభుత్వం రూ.99కే మద్యం అమ్మకాలు చేస్తుంటే ఈ బెల్ట్ షాపులు వల్ల అధిక ధర చెల్లించాల్సి వస్తోందని మందు బాబులు వాపోతు న్నారు. ప్రభుత్వం తక్కువ ధరకు ఇస్తున్న మద్యం దుకాణదారులు బెల్ట్ షాపుల ద్వారా ఎక్కువ ధరకు మద్యం అమ్మడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపులు వల్ల నిర్వాహకులు అత్యధి కంగా పెట్టుబడులు పెట్టారని ఆ సొమ్ము రాబట్టుకోవడానికి అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహణకు తెరతీశారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా బెల్ట్ షాపులు,కర్ణాటక మద్యం విక్రయాలపై ఎక్సైజ్ పోలీస్ అధికారులు దృష్టి సారించి అరికట్టాలని మహిళలు, మండల ప్రజలు కోరుతున్నారు. చేస్తున్నారు.

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం

- ఆకట్టుకున్న మెగా యోగాంధ్ర-2025
- హాజరైన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మెగా యోగాంధ్ర-2025 కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. బిటి కళాశాల మైదానంలో 5 వేల మందితో అత్యంత ఆహ్లాదకర వాతా వరణంలో ప్రారంభమైన యోగా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా, కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, డిఎఫ్ఒ జగన్నాథ్‌సింగ్, సబ్ డిఎఫ్ఒ సుబ్బరాజు, రాయచోటి ఆర్‌డిఒ శ్రీనివాస్, కలెక్టర్ సతీమణి మాధవి చామకూరి, పిల్లలు శ్రీనిత్య, శ్రీదిత్యతో పాటు, మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల, డిఆర్‌డిఎ ఐసిడిఎస్, వైద్య శాఖతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు, హెల్పర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు, విద్యార్థులు, మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించు కొని వైజాగ్‌లో ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్య మంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగా ప్రధాన గురువు డాక్టర్ పాల్ బ్రహ్మకుమార్, 15 మంది ఉప గురువులు ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరితో యోగాసనాలు చేయించారు. యోగ ఆసనాలు కార్యక్రమం ప్రారంభంలో ముందుగా లావణ్యశ్రీ నాట్య గురుకులం, భవిజ్ఞా, చైతన్య ఆశ్రమం, మదనపల్లి జడ్‌పి స్కూల్ విద్యార్థులు, యాష్ 8 డ్యాన్స్ అకాడమీ, భార్గవి గ్రూప్ తదితరులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆరోగ్య పరిరక్షణకు దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. **వీరబల్లి :** నిత్యం యోగ చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎంపిడిఒ నూర్జహాన్ తెలిపారు. యోగాంధ్రలో భాగంగా ఎంపిడిఒ మెడికల్ ఆఫీసర్లు, సచివాలయ ఉద్యోగులు, మెడికల్ సిబ్బంది, ఉపాధి సిబ్బంది, వెలుగు సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, వేసి యోగాలు చేశారు. ర్యాలీలు ప్రదర్శనలు నిర్వహించారు. యోగ పై ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించారు. **పీలేరు:** స్థానిక పట్టణంలో మినీ యోగాంధ్ర కార్యక్రమా న్ని విజయవంతంగా నిర్వహించారు. అధికారులు మండల వ్యాప్తంగా ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పిస్తూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళా శాల క్రీడా మైదానం యోగా డెమోలు, యోగా

యోగాసనాలు వేస్తున్న కలెక్టర్, అధికారులు

కాంపిటీషన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ భీమేశ్వరరావు, ఎంపిడిఒ శివశంకర్, పంచాయతీ ఇఒ గురుమోహన్, డిప్యూటీ ఎంపిడిఒ లతీఫ్‌ఖాన్ పాల్గొన్నారు. **సుండుపల్లి :** సుండుపల్లె యోగా సాధనలో లో భాగంగా నిర్వహిస్తున్న యోగా తరగతులలో మాస్టర్ ట్రైనర్, సుండుపల్లె జడ్‌పిహైస్కూల్ పీడీ రాధారాణి ఓపిక అభినందనీయమని ఎంపిడిఒ సుధాకరరెడ్డి పేర్కొన్నారు. యోగా సాధనలో పీడీని ఎంఇఒ రవీంద్ర నాయక్ అధికారులతో కలిసి సన్మానించారు. **నందలూరు :** అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణలో భాగంగా శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయ ఆవరణంలో ఎంపిడిఒ రాధాకృష్ణంరాజు, పిఇటి మాస్టర్ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఎంపిడిఒ మాట్లాడుతూ ఒత్తిడిని జయించేందుకు యోగ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారెడ్డి, ఇఒపి ఆర్‌డి అనిల్‌కుమార్, ఎంఇఒ నాగయ్య, ఎపిఎం శ్రీహరి, ఎఒ మల్లికార్జున, యోగా గురువులు కొత్తపల్లి రాజాఆచారి, సురేంద్రకుమార్, ప్రదీప్, వల్లంకొండు శివకుమార్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు, పాల్గొన్నారు. **పుల్లంపేట :** యోగాంధ్రలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ సానేశేఖర్, డాక్టర్ మనోజ్‌చంద్ర అన్నారు. వారు యోగాంధ్రలో పాల్గొ నండి ఆరోగ్యంగా ఉండండి అనే నినాదాలతో పుల్లంపేట పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్‌వివిడి సభ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మహిళ ఆరోగ్య కార్యకర్తలకు, ఎంఎల్‌హెచ్‌పి లకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆయాలు అందరూ యోగాసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ రాజా, శ్రీధర్, సూపర్‌వైజర్లు నిర్మలాదేవి, మణెమ్మ, జయలక్ష్మి ,హెల్త్ సూపర్వైజర్లు మహేష్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫారంపాండ్‌లతో భూగర్భ జలాలు పెరుగుదల

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

ఫారంపాండ్లు తవ్వుకోవడం వలన నీరు భూమిలోకి ఇంకి భూగర్భజలాలు పెరు గుతాయని ఉపాధి ఎపిడి నందకుమారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎపిఒ అంజినప్పతో కలసి తంబళ్లపల్లె గ్రామంలో చేపడుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పొలాల్లో అందరూ గుంతలు తవ్వుకోవడం వలన భూగర్భజలాలు పెరుగు తాయని అన్నారు. మండలంలో నిర్దేశించిన ఇంకుడు గుంతల లక్ష్యాలను నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ పనులకు వచ్చే విధంగా ఫీల్ అసిస్టెంట్లు కృషిచేసి కూలీల సంఖ్య పెంచాలన్నారు. ముఖ్యంగా ఉపాధిలో పండ్ల తోటలు, గడ్డి పెంపకంపై రైతులకు అవగాహన కల్పించి సాగు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆయన వెంట టిఎలు సుజాత, పుష్పకుమారి, భూదేవి, ఫీల్డ్ అసిస్టెంట్లు యేష్ పాల్గొన్నారు.

ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎపిడి నందకుమార్‌రెడ్డి

మహానాడులో పాల్గొన్న జగన్‌మోహన్‌రాజు

బహిరంగ సభను విజయవంతం చేయాలి : 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మహానాడు మన ప్రాంతంలో జరగడం ఎంతో అదృష్టమని గురువారం జరిగే బహిరంగ సభకు లక్షలాదిగా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు. కడపలో జరుగుతున్న రెండవ రోజు మహానాడులో ఆయన పాల్గొని కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి పసుపు సైనికుడు క్రమశిక్షణతో ఇంత భారీ కార్యక్రమాన్ని కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మహానాడు మూడవ రోజు జరగనున్న భారీ బహిరంగ సభకు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ప్రతి కార్యకర్త కదలాలని, పిలుపునిఆచ్చరు. కడప జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడు ను విజయవంతం చేసి మన ప్రాంత గౌరవాన్ని, రాష్ట్ర టిడిపి నాయకత్వం పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుందామని అన్నారు.

హైజీన్ శానిటరీ ప్యాడ్‌లను చూపుతున్న వైద్య సిబ్బంది

వ్యక్తిగత శుభ్రత అవసరం

ప్రజాశక్తి-రామాపురం

మహిళలు, కిశోర బాలికలు నెలసరి రుతుక్రమం సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత చాలా అవసరమని హెల్త్ కౌన్సిలర్ నోడల్ అధికారి పి.రవీంద్రబాబు పేర్కొన్నారు. మండలంలోని శుద్ధమల్ల పంచాయతీలోని ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం రుతుక్రమం, ఆరోగ్య పరిశుభ్రతపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మేస్టివల్ హైజిన్ స్కీం మహిళలకు, బాలికల వ్యక్తిగత పరిశుభ్రతకు ఎంత గానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం గురించి ఆరోగ్యసిబ్బంది గ్రామాల్లోని ప్రజ లకు అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు నెలసరి సమయంలో హైజీన్ ప్యాడ్ల విని యోగాన్ని ప్రోత్సహించడం, నెలసరి గురించి అపోహలను తొలగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండే ధరలలో శానిటరీ న్యాప్‌కిన్లు ఇవ్వడం ముఖ్య ఉద్దేశం ఉన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది ఏఎన్ఎం ప్రమీల ఆశ వర్క ర్లు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నాయకులు, కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధానత్యను ఇస్తామని తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పెద్దతి ప్పసముద్రం, బి.కొత్తకోట మండలాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. టి.సదుం పంచా యతీకి చెందిన వైసిపి నాయకుడు నరసింహప్ప అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో వైద్యం చేయించుకొని ప్రస్తుతం ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి ధైర్యం చెప్పారు.అదేవిధంగా గుంటిపల్లికి చెందిన నవీన్ అనే వైసిపి నాయకుడు రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పార్టీ నాయకులతో కలిసి పరామర్శించాడు. అనంతరం బి.కొత్తకోట పట్టణంలో పర్యటించి వైసిపి నాయకులు, కార్యకర్తలతో మమేకమయ్యారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ధైర్యంగా ఎదుర్కొందామని భరోసానిచ్చారు. ఎమ్మెల్యే వచ్చిన విషయం తెలుసుకొని నాయకులు, కార్యకర్తలు ఆయనను కలవడానికి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్ చిన్నికృష్ణ, రమేష్‌రెడ్డి, జి.వి.రామకృష్ణ, జి.చాంద్‌బాషా, అయుబ్‌బాషా, మల్లెల మాజీ సర్పంచ్ వెంకట్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విలీనమైనా.. సేవలు కొనసాగుతాయి

ప్రజాశక్తి - రాయచోటి : నాలుగు బ్యాంకులు విలీనమై ఆంధ్రప్రదేశ్ బ్యాంక్‌గా మారిందని, అయినా సేవలు మాత్రం యథాతదంగా కొనసాగుతాయని ఆంధ్రప్రదేశ్ బ్యాంక్ మేనేజర్ సదాశివరెడ్డి పేర్కొన్నారు. విలీన ప్రక్రియ పూర్తియిన తరువాత గ్రామీణ ప్రాంతాలలో ఖాతాదారులకు అవగాహన కల్పించేందుకు ఆయా ప్రాంతాలలోనే సేవా కేంద్రాల నిర్వహణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తు న్నారు. విలీనమైన బ్యాంకర్లలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్లు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఓదివీడు గ్రామంలోని ఖాతాదారులకు బ్యాంక్ సేవలపై వివరించి చెప్పారు. ఈసందర్భంగా నాలుగు బ్యాంక్లు ఒకే బ్యాంక్‌గా విలీనం చేయబడ్డాయని, ఇవన్నీ ఒకే గొడుగు కిందికి చేర్చడా నికి, డిజిలై జేషన్ చేయడానికి కొంత సయం పట్టడం వల్ల లావాదేవీలు కొంత ఆలస్యం అయ్యిందన్నారు. ఇప్పుడు మ్యానువల్ సేవల స్థానంలో డిజిటలైజేషన్ అయ్యిందని తెలిపారు. మీ ఫోన్ ద్వారా బ్యాంక్ సేవలు పొందవ చ్చున్నారు. ఇకపై గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇంటి రుణాలు, ఎడ్యుకేషనల్ లోన్లు, రైతుల రుణాలు తక్కువ వడ్డీకే ఇస్తామని చెప్పారు. రైతులు వ్యవసాయ రుణాలు త్వరగా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. అలాగే తమ బ్యాంక్ అధికారులు మీకు ఫోన్ చేసి మీ ఒటిపి అడగరని కావాలంటే ఏదైనా అవసరం అయితే ఫోన్ చేసి బ్యాంకుకు తీసుకురమ్మని కోరుతామని చెప్పారు. అలా అడిగారంటే అది పక్కా మోసమేనని వాటిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సమీర, ఫీల్డ్ ఆఫీసర్ పవిత్ర పాల్గొన్నారు.

లోకేష్‌కు పార్టీలో పెద్ద పదవి ఇవ్వాలి

- టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

30 ఏళ్లుగా జాతీయ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆత్మవిశ్వాసంతో పార్టీని నడుపుతున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మహానాడులో ఆయన ప్రసంగించారు. యువ నేత లోకేష్ ప్రజల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతున్నారని పేర్కొన్నారు. 2057 ప్లాటినం జూబ్లీ మహానాడు లోకేష్ నాయకత్వంలో జరగాలని చెప్పారు. చంద్రబాబు తర్వాత పార్టీలో పెద్ద పదవి లోకేష్‌కు ఇవ్వాలని ఈ మహాసభ కోరుకుంటుందని చెప్పారు. కడప ఎమ్మెల్యే మాధవిని అందరూ తక్కువ అంచనా వేశారని, ఫలితాలు చూశారని, అదరగొట్టారని, అదే మహిళ శక్తి అని జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అన్నారు.